SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 76 [incorrectly printed as "75"], number 5 (Oct 1, 1982)
TOC Supplied by: University of Texas Libraries


ఆంధ్ర సచిత్ర వార పత్రిక
1-10-82
150 పైసలు

# ఉత్తరాలు

**జయప్రద**

ఆంధ్రభూమి అందాల నటి జయప్రద ముఖచిత్రం కళ్ళు జిగేల్ మనిపించేలా ఉంది.

కడియాల చంద్రుడు (మహబూబ్‌నగర్)

*　　*　　*

జయప్రద ముఖంతో వెలువడిన (మన) ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాల బాగుంది. విమర్శించడానికి అందులో వాకేమీ దొరకలేదు.

చింతకింద ప్రసాదరావు (విజయవోలు)

**ముచ్చటైన జంట**

"చిరంజీవి, గీత"ల జంట చూడముచ్చటగా వుండి మమ్మెంతగానో ఆకట్టుకొంది.

పి. పాండురంగారెడ్డి (చిత్తూరు)

**కంటతడి**

అందాల నటి "శ్రీదేవి" ముఖచిత్రంతో వెలువడిన 13.8.82 నాటి ఆంధ్రపత్రిక చూడటానికి రెండు కళ్ళు, వెయ్యి కళ్ళయినా చాలవనిపించేంత అందంగా ఉంది. పర్ణబాటు కథ చదివి కంట తడిపెట్టాను.

కందిగట్ల ప్రభాకర్ (జనగామ)

**వేశ్యావృత్తి**

విన్నకోట సుశీలాదేవి గారి "దేవదాసీ" అనే వ్యాసము నన్నెంతో ఆకర్షించింది. సుమారు 8వ శతాబ్దము నుండి ఇప్పటివరకు వేశ్యావృత్తి ఏవిధముగా మారుతూ వచ్చిందో ఉదాహరణలతో బాగా వ్రాయగలిగారు.

కె. గోపాల్‌రెడ్డి (వాగుల్‌పల్లి)

( 66వ పేజీ చూడండి )

## షేక్ అబ్దుల్లా అస్తమయం

జమ్మూకాశ్మీర్ రాజకీయాలలో గత అర్ధ శతాబ్దిగా అత్యంత ప్రముఖ పాత్ర నిర్వహించి తిరుగులేని నాయకుడిగా, కాశ్మీర్ సింహంగా, కాశ్మీర్ ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందిన షేక్ మహమ్మద్ అబ్దుల్లా సెప్టెంబరు 8వ తేదీ రాత్రి హృద్రోగ కారణంగా శ్రీనగర్‌లో అస్తమించారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు.

ప్రధాని శ్రీమతి గాంధీ, ఆమె మంత్రివర్గ సహచరులు కొందరు, లోక్‌సభ స్పీకర్, ప్రతిపక్ష నాయకులు, కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్‌లు, పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రముఖులెందరో షేక్ అబ్దుల్లా అంతిమ యాత్రలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

అపూర్వమైన రీతిలో అశేష జనవాహిని షేక్ అంత్యక్రియలకి హాజరై అశ్రుతర్పణం విడిచింది.



భారత ఉపఖండంలో అగ్రశేణి రాజకీయ నాయకుడుగా పేరు పొందిన షేక్ అబ్దుల్లా అస్తమయం ఎన్నో రకాలుగా లోటుని సృష్టించిందనటంలో అతిశయోక్తి ఏంతమాత్రం లేదు.


**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు

[1938 1972]

శుక్రవారం : 1-10-'82

దుందుభినామ సం. ఆశ్వయుజ శు. త్రయోదశి

సంపుటము 75 సంచిక 5

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

ఆరు మాసాల చందా రు. 42-90

పోస్ట్‌లో ఏడాది చందా రు. 85 80

విడి ప్రతి వెల రు 1-50

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక


ముఖచిత్రం :

"మేఘసందేశం" లో

జయప్రద, అక్కినేని నాగేశ్వరరావు

**కథలు :**

మధురం మధురం అధరం మధురం ... 8

పాకం కుదిరింది ... 16

ఓ. సీతాపతి కధ ... 48

అల్లుడూ-ఆషాఢ మాసం ... 52

మల్లె తీగ ... 56

బాకీ ... 60

**సీరియల్ నవలలు :**

దాంపత్య సంగీతం ... 20

కాలం కరిచాక ... 26

ధర్మోరక్షతి రక్షితః ... 44

**వ్యాసాలు, శీర్షికలు :**

ఉత్తరాలు—4, మ్యాడ్ క్లీ లే—6, లోకం పోకడ—7, డాక్టర్ సలహాలు— 25, సుదర్శనం — 31, సినిమా — 36, అమితాబ్ బచ్చన్...-42, పాలాక్షుడి డైరీ-55, ప్రశ్నావళి — 59, వారఫలం — 62, హైదరాబాద్ నోట్ బుక్ — 63.